# MASTER C.V.V.

**B.R.T.R. Yoga Samacharam No. 6-08**

Editor : **P.S.R. Sarma**

Associate Editors :

**R. Krishna Murthy, J. Narayana Murthy**

## CONTENTS

ఆహ్వానము .................................................... 2

యోగ థియరి – నోట్స్, ఒంగోలు .......................... 3

B.R.T.R. Yoga Samacharam, Editor ................... 10

ప్రమాణము – సాంప్రదాయము............................ 13

మాస్టర్ సి.వి.వి. జయంతి ఉత్సవము...................... 23

యోగా జర్నలు.............................................. 26

విజయవాడ యోగ సమావేశ సందేశము .................. 28

గుంటూరు .................................................. 32

Life Members .................................................... 33

M.T.A. Letters .................................................... 33

Lotus Congregation September 2008 .................. 38



C.V.V. (Nov.'08).p65 Shreesai Graphics Proofs 1

## ఆహ్వానము

మాస్టర్ ఎం.బి.ఎస్.గారి 102వ జయంతిసందర్భముగా డిసెంబరు 2వ తేదీ ఉదయం 6-00 గంటల నుండి సాయంత్రం 7-00 గంటల వరకు పిడుగురాళ్ళ యోగా స్కూలులో యోగ సమావేశము జరుగును. యోగమిత్రులు అందరూ పాల్గొనవలసినదిగా విజ్ఞప్తి.

**సాధక మిత్రులు**

**పిడుగురాళ్ళ యోగా స్కూలు**

# యోగ థియరి - నోట్స్

**యోగ స్కూలు, ఒంగోలు**

**12. 6. 29**

"నేను నా తండ్రి ఇద్దరం ఒక్కరే. నేను ద్వారము. నా ద్వారానే నీవు నా తండ్రి లోకమును చేరగలవు" (I and my father are one. I am the gate. Through me alone you can enter the Kingdom of God.")

ఈ ప్రపంచమునంతటిని కంట్రోలు చేయుచున్న ఆ మహాశక్తి మన 'సింబల్' ద్వారా ప్రకటీకృతమగుచున్నది.

.........

మానవులు ఎందుకు, ఎలా సృష్టింపబడుచున్నారు? ఇదంతా దైవలీల అని గ్రహించవలెను. రాజు సేవకునిగా నటెంచవలెనను కొన్నపుడు, తాను రాజుననే విషయం పూర్తిగా మరచిపోతేనే గాని తాను చక్కగా నటించలేడు. ఇదే విధంగా భగవంతుడు భూమికి దిగివచ్చినపుడు తాను సర్వశక్తివంతుడననే విషయము మరుగుపరచటం జరుగుతుంది.

........

ఆరిజిన్ నెం. 2 : (మాస్టర్) తన శక్తిని గ్రహములకందించగా అవి తిరిగి దానిని మానవులకు (సాధకులకు) అందించుచున్నవి. ఈ విధంగా సాధకులకు శక్తిని అందించటాన్ని "ప్లానెటరి లీడింగ్" అంటారు. గ్రహములకు ప్రాణశక్తిని అందించటం ఎందుకు? ఏలనన అవి మానవులను తయారుచేసి వారి



C.V.V. (Nov.'08).p65 Shreesai Graphics Proofs 2

జీవితములను శాసిస్తున్నవి. అనగా గ్రహముల అదుపాజ్ఞలకు లోబడి మానవుడు జీవిస్తున్నాడు. సృష్టి విధానములో ఎలాగూ గ్రహములు మానవునికి ప్రాణశక్తిని అందించటం వల్ల వారు జీవించుచున్నారు. ఇప్పుడు అనగా నూతన యోగము ఆవిష్కరింపబడిన తరువాత, మాస్టర్‌గారు గ్రహములకు అదనంగా ప్రాణశక్తిని ఇచ్చి, ఎప్పుడు ఎవరికి అందచేయాలో నిర్దేశించారు.

...........

మానవుడు మూడు కోశములు కలిగి భూమిపై నిలిచి యున్నాడు. (ఫిజికల్ లేక స్థూల శరీరము, ఈథరిక్ బాడి, యాస్ట్రల్ బాడి). మానవుని పాదములు భూమిని తాకుచున్నవని అనుకుంటాము కాని అట్లు కాదు. నిజానికి పాదములకు భూమికి మధ్య సూక్ష్మంగా కొంత ఖాళీ (స్పేస్) ఉన్నది. ఇది మనకు గోచరము కాదు. తెలిసికోలేము. మానవునికి రెండు విధములైన జీవన విధానములున్నవి. ఒకటి చీఫ్ లైఫ్. ఇది గ్రహముల ద్వారా మానవులకు కలుగు సుఖదుఃఖములతో కూడిన జీవనము. రెండవది మెర్రిలైఫ్. ఇందు కష్టసుఖాలకు తావులేదు. అంతా 'ఆనందమే'. ఇది మనకు మన నూతన యోగము ద్వారా లభింపవలసియున్నది. ప్రథమంగా 1918, జూన్ 23వ తేదీన మాస్టర్ గారికి మెర్రిలైఫ్ యాక్టివిటి పని చేసింది. ఈ మెర్రిలైఫ్ తిరిగి రెండు విధములు : 1) మెర్రి ఇన్‌చీఫ్, 2) ప్యూర్ మెర్రిలైఫ్.

## ట్రీట్‌మెంట్

ట్రీట్‌మెంట్ విధానము నాల్గు రకములుగా ఉంటుంది. ఒకటి సాధకుడు రోగిని తాకి ట్రీట్ చేయుట, 2) తాకి తాకనట్లు అతి సున్నితంగా నిమురుచు ట్రీట్ చేయుట, 3) దూరముగా నుండి సింబల్ వేసి ట్రీట్ చేయుట, 4) సంకల్పము ద్వారా ట్రీట్‌మెంట్ ఇవ్వటం.

శారీరక సుఖము, సంతానప్రాప్తి కొరకు స్త్రీ పురుషుల కలయిక అత్యవసరమా? ఈ రెంటిని మనము యాస్ట్రల్ ప్లేనులో సాధించలేమా? అలా సాధించటం ఎంతవరకు సాధ్యము? ఆలోచించండి.

..........

ఈ సందర్భములో మానవ సృష్టికి ఏఏ అణు సముదాయముల కలయిక ఎలా జరుగుచున్నది అనే విషయము కనక మనము తెలిసికొనగలిగితే, సృష్టి రహస్యము మనకు అర్థమైనట్లే. గర్భధారణ కవసరమగు పదార్థముల సమ్మేళనము తెలిసికొన్న ఎడల, ప్రకృతి పురుషుల సంయోగము లేకుండగనే సంతానము పొందటం సాధ్యమవుతుంది. అప్పుడే మనము నిజముగా స్వాతంత్ర్యము సాధించినట్లు 'ఇండిపెండెన్స్' అనగా ఇన్, డీప్, అండ్, దెన్ స అండ్ ఎన్‌జాయ్ స్వరాజ్. (In deep and then enjoy Swaraj). ఈ స్థితి మనకు లభించిన, మనము కోరికలు లేని స్థితిని చేరుకుంటాము. ఇదే అమృతత్వము. ఏదియును అవసరము లేని ఆనందమయమైన స్థితి.



C.V.V. (Nov.'08).p65 Shreesai Graphics Proofs 3

## హాఫ్‌కప్ ప్రిన్సిపుల్

సింబల్ వివరణ. మొదటి ప్రాణశక్తి తరంగము 'సి' అనే ఆకారము గలది. రెండవ లైఫ్ వేవ్ 'యన్' చిహ్నము. మూడవ శక్తి తరంగము రెండవ తరంగము మొదలైన మొదలైన చోటు (బిందువు) నుండి అనగా N ప్రారంభమైన బిందువు నుండి 'సి' ప్రారంభము వరకు గల రేఖాకృతి. సింబల్‌లోని 3 దశలు ఇట్లున్నవి.

బొమ్మ

ఈ మూడు శక్తి తంగముల ప్రాసరమును సూచించు ఆకృతియే 'సింబల్'. ఇందు మాస్టర్‌గారి నామాక్షరములు అనగా 'సి.వి.వి.' ఏర్పడియున్నది.

.........

ప్రతి మానవుడు ఒక కేంద్రము (సెంటర్) ఎట్లనగా ప్రతి వ్యక్తికి చుట్టు ఒక గోళమున్నదనుకొనిన ఆ గోళమునకు అతడు సెంటరు అగును. ఇలా ప్రతి వ్యక్తికి గల గోళములు వేరువేరుగా నున్నను అవి అన్నియు కలిసి విశ్వగోళమునకు కేంద్రమగును. ప్రస్తుతము విశ్వమునకు సూర్యుడు కేంద్రముగానున్నాడు. కాని మన యోగము సిద్ధించినపుడు సూర్యుడు భూమిలో లీనమై భూమియే విశ్వకేంద్రము కాగలదు.

మన ఛాతికి ఇరువైపుల ఎముకల కలుపుచు మధ్యలో 'స్టెర్నమ్' అను ఎముక నిలువుగా ఉండును. జాగ్రత్తగా గమనిస్తే, ఈ ఎముక ప్రతి 2 సంవత్సరములకు క్రిందికి పెరుగుటను గ్రహింపవచ్చును. యం.యస్.గారి విషయంలో ఇలా జరిగింది ఇకముందు, ప్రక్క ఎముకలన్నియు ఈ స్టెర్నమ్‌కు అను సంధానించబడును. కొందరు సాధకులు ప్రేయర్ సమయములో తమలో జరుగు వర్కింగ్‌ను గమనించలేరు. ఏదైనా ఒక విషయమును ప్రయత్నపూర్వకంగా పరిశీలించటము చేస్తే అది మన అనుభూతికి అడ్డుగా నిలుస్తుంది. ప్రత్యేకంగా అలా దృష్టి పెట్టకుండా ఉంటే వర్కింగ్ సాగిపోతుంటుంది. ప్రయత్న పూర్వకంగా మనస్సును కేంద్రీకరించే బదులు ప్రాక్టీసులో మనస్సును స్వేచ్ఛగా వదిలితే వర్కింగ్ అనుభూతికి అందుతుంది. కొందరు శ్వాసకు, వర్కింగ్ గమనికకు ముడి పెడుతుంటారు. ఇదియును సరికాదు.

మీడియమ్ కె.యస్. (కప్పగంతుల సత్యనారాయణ మూర్తి) గారు చెప్పిన విషయములు :

"మనము ఏ కోర్సు ప్రాక్టీసు చేసినా దానికి సంబంధించిన ఫోర్స్ మనపై తప్పక పనిచేస్తుంది. ఒక్కొక్కసారి ఒకే సాధకునిలో స్త్రీ, పురుష సెక్స్ ఫోర్సెస్ పనిచేయటానికి అవకాశము ఉన్నది. మీడియములు సత్యయోగ సాధకులు లోకకల్యాణము ప్రపంచ శాంతి కొరకు సంకల్పించి ప్రార్థనలు చేయవలసి ఉంటుంది. మాస్టర్‌గారి సేవకులుగా ఇది మన కర్తవ్యము."



C.V.V. (Nov.'08).p65 Shreesai Graphics Proofs 4

స్వాధిష్ఠాన అనాహత చక్రముల మధ్య జరుగు శ్వాస వర్కింగ్ ఉన్నతమైనదిగా గ్రహించవలెను. ఈ రకమైన వర్కింగ్ మిత్రుడు మిన్నికంటి గురునాథశర్మలో జరగింది.

మన పెద్దలు ఏది నిషిద్ధమని చెపుతారో అది చేయాలని ఉబలాట పడటం మానవ సహజము. పరస్త్రీ గమనము మహాపాతకము. మరి స్వప్నములలో ఇలా జరిగితే మంచిది అని అంటారు. ఎందుకు?

మాస్టర్‌గారు ఒకసారి ఇలా అన్నారు. "ఎవరైనా మాస్టర్స్ నోట్స్‌గాని, థియరీగాని చదువునప్పుడు వారికి వైబ్రేషన్స్ అనుభూతమైతే, అది సంతోషించదగిన విషయము."

'ట్రాన్స్‌లో జరిగే వర్కింగ్ వలన ప్రయోజన మేమి? ఏదైనా అనుభూతి, తాను జాగ్రతా వస్థలో పొందినపుడే అది ప్రయోజనకరము. ట్రాన్స్ వర్కింగ్ హయ్యర్ ప్లేన్లకు చెందినది. కనుక వర్కింగ్ జరగేటప్పుడు, శరీరములో వేడి అధికంగా ఉత్పన్నమవుతుంది.

ఈ సంవత్సరము మనలోగాని ప్రపంచములో గాని చెప్పుకోదగ్గ మార్పు ఏదైనా సంభవించుచున్నదేమో గమనించండి. మీడియమ్స్ తమలో ఏదో మార్పు వస్తున్నదని చెపుతున్నారు. బాహ్యంగా ఏదైనా మార్పు జరుగుతూ ఉంటే, దానిని ప్రపంచములో అందరు గమనించ కలిగి ఉండాలి. ఏదైనా మార్పు మీడియములలో సాధకులలో గమనించబడితే, అది మిగితా వారికి కొంచెము ఆలస్యముగా తెలుస్తుంది.

## గంగావతరణము

ఆది నుండి అణువు బయలుదేరింది. అదే సృష్టికి ఆరంభము ఈ అణువునుండియే ఇతరములు అనగా దేవుళ్లు, లోకములు గ్రహమండలము, భూమి, జీవరాశి, మానవులు సృష్టింపబడినవి. ఘనీభవించిన భూమిపై మానవసృష్టి జరిగింది. మానవ శరీర నిర్మాణములోని కొన్ని లోపముల వలన వానికి సంపూర్ణముగా ప్రాణశక్తి ఇవ్వటానికి వీలు లేకపోయింది. ఒకవేళ అలా ఇచ్చిన యెడల వాని శరీరము ఛిన్నాభిన్నమైపోయేది. ఈ లోపాన్ని సరిద్దిటానికే ఆ ఆది పరబ్రహ్మము మానవునిగా (మాస్టర్ సి.వి.వి.గా) భూమిపై అవతరించి, అనంత ప్రాణమును ముందు తాను గ్రహించి, మీడియములకు, పిల్ల కాలువల ద్వారా శక్తి ప్రసారము చేశారు. ఈ శక్తిని వారు తమవంతుగా తమ వద్దకు వచ్చిన యోగసాధకులకు (సింపతైజర్స్) అందించుచున్నారు. ఈ విధంగా ప్రాణశక్తి హయ్యర్ లెవెల్స్ నుండి మాస్టర్ గారి ద్వారా, మీడియముల ద్వారా సాధకులకు చేరు విధానమును "గంగావతరణము" అనే పురాణగాథ ద్వారా చక్కగా అర్థము చేసికొనవచ్చును. ఆకాశగంగ నేరుగా భూమిపై పడితే, భూమి బద్దలై సర్వనాశనము జరుగకుండా, మధ్యలో శివభగవానుడు, ప్రథమంగా గంగను, తన శిరస్సుపై దించుకొని, ఆ తరువాతనే భూమిపై ప్రవహింపచేసినాడు. మన యోగములో కూడ మాస్టర్‌గారు ఇదే రకమైన భూమికను నిర్వహించినారు. ప్రస్తుత సృష్టి విధానములో వైవస్వత మన్వంతరము జరుగుచున్నది. ఈ



C.V.V. (Nov.'08).p65 Shreesai Graphics Proofs 5

మన్వంతరములో కలియుగంలో ప్రథమ పాదము నడుస్తున్నది.

ప్రపంచములో సత్యము అసత్యము కలిసిమెలిసి యున్నవి. పూర్ణసత్యము, పూర్ణ అసత్యము అనేవి సృష్టిలో లేవు. ఉండటానికి వీలులేదు.

ప్రాక్టీస్‌లో దేనిమీద కాన్సంట్రేషన్ చేయనవసరము లేదు. ప్రార్థన యొక్క భావార్థమును గురించి భావించవచ్చును.

26-12-31 : మన యోగంలో '10' అనే సంఖ్యకు చాలా ప్రాముఖ్యమున్నది. అది 10 సం॥లు, 10 నెలలు లేదా 10 రోజులు కావచ్చు. ఈ గణనలో ప్రతి 10 యూనిట్ల తరువాత మార్పు అనేది తప్పక వస్తుంది. అందుచేతనే 'స్వామి' (మాస్టర్) మీడియమ్స్‌చే, తాము 10 సంవత్సరములు మధ్యలో మానకుండా శ్రద్ధగా యోగము చేసికొనెదమని, ఇనిషియేషన్ సమయములో వాగ్దానము చేయించినారు. వివిధ రంగములలో నిష్ణాతులైన వారు సైతము మారుమాటాడక వారి ఆజ్ఞను శిరసావహించారు.

## B.R.T.R. YOGA SAMACHARAM, EDITOR

ఆర్యా,

పోయిన వారం ది.20-9-2008 మరియు 21-9-2008న జరిగిన లోటస్ కాంగ్రిగేషన్, విజయవాడలో నిర్వహించినందుకు చాలా సంతోషము. ఆ సందర్భంగా మాకు చాలా సందేహములు కలిగినవి. అవి మీ ద్వారా అంటే జనరల్ ద్వారా తీరుతవని ఆశిస్తున్నాను.

ఆర్యా,

ఈ కాంగ్రిగేషన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యము ఏమిటి? నాకు తెలిసినంతవరకు ఈ సమావేశములో మాస్టరు గారి ప్రార్థన (సాధన) చేయు వారందరు ఒకచోట సమావేశమై ఒక ప్రణాళికను తయారు చేసుకొని అందరు దాని ఆచరించేటట్లు చేయడమని అనుకొంటాను. అంటే అందరు జనరల్ ప్రేయర్ ఒకటిగా, అలాగే నెం.1 చేయడం గురించి, మాస్టర్స్ ఓన్ అడ్జస్ట్‌మెంట్స్, యోగముల గురించి అంటే ప్రతి సాధకుడు చేయవలసిన మినిమమ్ ప్రేయర్స్ అందరిచే చేయంచుట అని నా భావన. కుంభకోణములో మాస్టరుగారు చేయించిన క్రమములో అందరిచే చేయించి వారిని ఆధ్యాత్మికముగా ఉన్నత స్థితిలో ఉంచుట ముఖ్య ఉద్దేశము.

కాని రానురాను జరుగుతున్నది ఏమిటో అర్థము కావటము లేదు. ఉదా : కార్యక్రమమును ముందుగా ప్రకటించకపోవటము సాటి సాధకులతో చర్చించకపోవటము. విజయవాడ సమావేశములో ఇది తేటతెల్లమైనది. ఎం కోర్సు చేయడానికి అందరు అర్హులు కారు. ప్రాథమికముగా కొన్ని కోర్సులు చేసినవారు మాత్రమే అర్హులు అని వారిచేతనే చేయించవలెనని పెద్దలు చెప్పగా వినియున్నాము. ఇన్ని మాత్రమే చేయవలెను అని కదా అన్నారు. అలాకాక నామ స్తోత్రమువలె 1 గంటకు 400 చొప్పున చేయుట ఎంతవరకు సమంజసము. కనీసం లోటస్ కాంగ్రిగేషన్ కమిటి సభ్యుల అనుమతి యున్నదా! గమనించగలరు.



C.V.V. (Nov.'08).p65 Shreesai Graphics Proofs 6

నాకు తెలిసినంతవరకు ట్రీట్‌మెంట్ అనునది ఒక ప్రక్రియ. బ్రీతింగ్ ద్వారా ఇండివిడ్యువల్స్‌కు జరుగవలసినది అంతే కాని సమూహమందు సాధ్యము కాదు.

సీనియర్ సాధకులచే ప్రసంగాలన్నారు. వారికి ఏదన్నా టాపిక్ ఇచ్చారా లేక ఉద్రేకపూరిత ప్రసంగాలే చేయుచున్నారా. ప్రసంగాలు సాధకులను మార్గ నిర్దేశంగా ఉండాలని కాని కన్ఫ్యూజ్ చేయరాదు. ఒకరేమో కోర్సులు దండుగ, చెత్త అన్నారు మరియొకరు ముఖ్యము అన్నారు. ఏది అనుసరించాలి. అక్కడికి వచ్చిన వారు పాదాభివందనాలతో, ఎవరి ఇండివిద్యువాలిటీతో వారు సతమతమవుతున్నారు. గురువులుగా వారి ప్రతాపాన్ని వారి శిష్యులకు తెలియపరచుటకు, క్రొత్తవారిని చేర్చుకొనుటకు ఇవి ఉపయోగపడుతున్నవి. ఇంత యోగం చేసిన, చేస్తున్నవారు కూడా వదలలేకపోతున్నారు. మరి యెప్పుడు "We" ని గుర్తిస్తారో తెలియడము లేదు.

ఇంకా కొందరు మీరంతా పాతకాలం, ఎప్పుడో 1910 నాటి రూల్సును పట్టుకొని వేళ్ళాడుతున్నారు. ఆ సాధన అంతా మారింది. ఇప్పుడు అంతా స్పీడ్ కదా అని అంటున్నారు. మాస్టరు గారు సూచించిన రూల్స్‌నే అవాయిడ్ చేయడం ఎంతవరకు సబబో గుర్తించగలరు.

18 సంవత్సరాలలోపు వారు, పెండ్లి గాని వారు యోగానికి అనర్హులని చెప్పారు కదా! దానిని పాటిస్తున్నట్లు ఎక్కడా కన్పించలేదు.

అలాగే మాస్టరు గారి పేరును కార్డులమీద, పాంప్లెట్ల మీద, షాపుల మీద, అడ్వర్‌టైజ్‌మెంట్స్‌గా వాడుట ఎంతవరకు సబబు. ఈ విషయములు వెలువరించడములో ఏమన్నా పొరపాట్లు ఉన్న యెడల క్షమించగలరు.

ఇట్లు
యోగమిత్రుడు
అక్కిరాజు అచ్యుతరామశర్మ
నర్సరావుపేట.

## ప్రమాణము - సాంప్రదాయము

ఏదైనా ఒక పనిని క్రమబద్ధంగా చేయాలి అంటే దానికి ఒక ప్రమాణమును కానీ సాంప్రదాయము కాని పాటించాలి. అప్పుడు అది ఒడుదుడుకులు లేకుండా సాగిపోతుంది. అలాంటి ఉద్దేశ్యము తోటి అనగా ఆ పని నిర్విఘ్నముగా సాగి దాని ఫలితమును పొందుటకు గాను కావలసిన జాగ్రత్తల తోటి ప్రమాణములు ఏర్పరచబడతవి. అదేవిధముగా ఒడుదుడుకులను తట్టుకొనునట్లుగా సాంప్రదాయములు ఏర్పరచబడతవి.

ఇప్పటివరకు హిందూ ధర్మమునకు వేదము ప్రమాణము. ఏ విషయమునైనను కూలంకషముగా చర్చించుటకు వేదములలో ఈ విధముగా నున్నది, అందువలన ఆ విధముగనే ఈ విషయమును ఆచరించవలయును అని నిర్ధారణ చేయుట జరుగుచున్నది. మన పూర్వీకులు అయిన ఋషులు ఆ విధము



C.V.V. (Nov.'08).p65 Shreesai Graphics Proofs 7

గానే ఆచరించిరి. అందువలన ఇది ఋషి సాంప్రదాయము అని ఒక ఆచరణను సమర్థించుట లేక తిరస్కరించుట జరుగును. మన యోగము నూతనమైనది. ఇది వైదికము గాని, ఋషి సాంప్రదాయమైనది కానీ కాదు. ఇందులోని విషయములు వేదములలో చెప్పబడిన వాటికంటే సూక్ష్మతరమైనవి. ఇందులో చెప్పబడిన పద్ధతులు ఎక్కడను, ఎప్పుడునూ ఆచరించబడలేదు. ఇది మాష్టరు సి.వి.వి.గారు ఏర్పరచిరి. దీనికి అథారిటీ నేనే అని ఎం.టి.ఎ. గారు, సి.వి.వి.గారి డైరీల ద్వారా మనకు తెలియచేసిరి. అందువలన ఈ యోగములో చేయు ఏ ప్రక్రియకైనను సి.వి.వి.గారి నోట్సులు, డైరీలు, వారు ఇచ్చిన సూచనలు మాత్రమే అథారిటీ. వాటినే అనుసరించవలయును. సి.వి.వి.గారు నాకు విజన్స్‌లో చెప్పినారు. నాకు ఆటో రైటింగ్‌లో వచ్చినది, నాకు ఇన్‌ట్యూషనల్‌గా తెలిసినది అని చెప్పిన వాటిని, ప్రమాణ ఆధారము లేకపోయిన వాటిని, అనుసరించుట ఉత్తమము కాదు. పై విధముగా 99 విషములు ప్రతిసారి పైన పేర్కొన్న పద్ధతుల ద్వారా ముందుగా తెలియబడినవి.

సత్యమైనను 100వ విషయమును ఆచరణలో పెట్టవద్దు. ట్రిక్ యాక్టివిటి వలన ఆ 100వ విషయము ఋజువునకు రాకపోవచ్చును అని పెద్దల ద్వారా వినుచున్న ఆధ్యాత్మికపరమైన ఆచరించదగిన విషయము. అందువలన పైన పేర్కొన్న ఆటో రైటింగ్‌ను, ఇన్‌ట్యూషనల్‌ను మొదలగు వాటిని అనుసరించవద్దు అని చెప్పబడినది.

మాష్టరు సి.వి.వి.గారు 1922 వరకు ఈ యోగమును కుంభకోణమున ఒక యోగా స్కూలుగా నడిపిరి. వారు ఉండగానే వారు ఏవిధముగా ప్రాక్టీస్ చేయుచున్నారో అదే విధముగా మద్రాసులో శ్రీ కప్పగంతుల సత్యన్నారాయణమూర్తి గారి గైడెన్సులోను మరియు ఒంగోలులో శ్రీ మైనంపాటి నరసింహం గారి గైడెన్స్‌తోను ఎం. కోర్సును చేయించినట్లుగా సి.వి.వి.గారి లెటర్ నెం. 451/1922 తేది 11-3-1922, ఎల్.నెం. 587/1922 తేది 24-4-22, ఎల్.నెం. 595/1922 తేది 3-5-1922 న ఎం.ఎన్.గారికి సి.వి.వి.గారు వ్రాసిన లెటర్స్ వల్ల తెలియుచున్నది.

మాష్టరు సి.వి.వి.గారు వారు చేయటమే కాకుండా సమర్థులైన వారిని తను ఎన్నుకొని వారిచే కూడా చేయించినట్లుగా తెలియుచున్నది. నేను ఉటంకించి లెటర్ "Life and Sayings of Master M.N." అనే గ్రంథమున పేజి 31, 32, 33లలో గలవు. మాస్టరు సి.వి.వి.గారి తరువాత వారి యోగమును అనుసరించు క్రమము రెండు విధములుగా మారినది.

1) మాష్టరు సి.వి.వి.గారు చేయించినట్లుగా (మనకు డైరీలు ప్రమాణము) మాష్టరు గారి వద్ద చేరిన మీడియమ్స్ యోగా కోర్సులను చేయు వర్గము ఒకటి. అందు ముఖ్యులు మైనంపాటి నరసింహంగారు క్రమబద్ధముగా కోర్సులను ఎంచుకొని సాధన చేయుచూ ఆధ్యాత్మిక ఉన్నతిని బడయుట వీరి మార్గము. వీరు



C.V.V. (Nov.'08).p65 Shreesai Graphics Proofs 8

కోర్సులను సాధన చేయుచూ ట్రీట్‌మెంట్‌ను కూడా ఒక విభాగముగా తీసుకొని చేయుచుండిరి.

2) శ్రీ ప్రభాకరశాస్త్రి గారు మాష్టరుగారి నామమును మాత్రమే చేయుచూ ఏ కోర్సులను చేయక యోగ లక్ష్యమును ప్రసాదింపుడని ప్రార్థన చేయుచూ పవిత్ర ప్రేమతో తమ వద్దకు వచ్చిన అస్వస్థులకు స్వస్థత చేకూర్చుట వీరి మార్గము.

ఇప్పటివరకు పై రెండు విభాగముల వారు ఎవరి పద్ధతి వారికి అత్యున్నతమైనదిగా భావించి వారి పద్ధతిలో వారు చేయుచుండిరి. ఇంతవరకు బాగుగనే ఉన్నది కానీ ఈ మధ్య ఈ రెండు వర్గములలో మేము, మా పద్ధతి గొప్ప అని చాటుకొనుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. కానీ మీరు మీ పద్ధతిని మానండి. మా పద్ధతిని అవలంభించండి అని ప్రయత్నము చేయుట వారు వారి హద్దులను దాటి ప్రవర్తించుటయే యగును. విజయవాడ లోటస్ కాంగ్రియేషన్‌లో ఒకరు ప్రసంగించుచూ కోర్సు నామములను చేయనవసరము లేదు. మాస్టరు గారి ఇనిషియల్స్‌ను ఒక్కసారి ఉచ్చరించి శరీరములో కలుగు మార్పులను గమనించిన చాలును. ఆ నామములలో ఏమీ లేదు. అవి అన్నీ “చెత్త” అని చెప్పినారు. మాష్టరుగారు ఇచ్చిన కోర్సు నామములను ఆధ్యాత్మిక క్రమాభివృద్ధి కొరకు నిర్దేశించినవిగా భావించి చేయువారు ఏర్పరచుకొనిన సమావేశములో ఆ విధముగా ప్రసంగించి అక్కడివారి మనోభావములను, విశ్వాసములను దెబ్బతీయు

నట్లుగా చేయుట ఆహ్వానించదగిన విషయము కాదు. ఇట్టి ఆవేశపూరిత ఉపన్యాసముల ద్వారా పొందునది ఏమీలేదు అని గ్రహించి నడుచుకొనుట ఉత్తమము.

లోటస్ కాంగ్రిగేషన్‌లో పాల్గొను సాధకులందరూ మాష్టరు గారి ఇనిషియల్స్ చేస్తూ, వారు ఇచ్చిన నామములను చేయు వారికి, ఒక్క ఇనిషియల్స్ మాత్రము చేయువారికి కలిగిన అనుభవము వీరికి కలుగదా? ఎందులకు వారికి, వారి విధానమును అనుసరింపచేయవలెననెడి తపన?

ఇంకొకరు నాకు ఆటో రైటింగ్ ద్వారా మాష్టరు గారి నుండి డైరెక్ట్‌గా సందేశములుగా వచ్చుచున్నవి. అందులో కోర్సులను చేయవలసిన అవసరము లేదు అని ఉన్నది కాబట్టి మీరు ఈ విషయములను కాంగ్రిగేషన్ సమావేశములలో తెలియచేయ వలసినది అని వర్తమానము పంపిరట. ఇదియును పైన ఉదహరించిన పద్ధతిలోనే ఉన్నది.

మాష్టరు గారుపైన తెల్పిన వారి ద్వారా మాత్రమే కోర్సు నామములను చేయవలదని తెలియచేయగలరా? కోర్సు నామములను చేయు బృందములో గల ముఖ్య వ్యక్తులకు డైరెక్ట్‌గా తెలియచేయలేరా. నామదేవుడు దున్నపోతు ద్వారా వేదములను వల్లించునట్లుగా చేయగలిగినప్పుడు పరమాత్మ తత్వము సంపూర్ణముగా నిండి ఉన్న మాస్టరు సి.వి.వి.గారు వారు స్థాపించిన యోగమును సుస్థిరపరచుకొనుటకు గాను వారు ఆ మాత్రము చేయలేరా? వారు సర్వసమర్ధులు అని ఈ



C.V.V. (Nov.'08).p65 Shreesai Graphics Proofs 9

విషయమును, ఎవరి మార్గమున వారు నడచుకొనుచూ సి.వి.వి.గారికి వదిలివేయుట ఉత్తమము కదా!

నిజముగా ఏది అవసరమో అది జరుగును అని మాస్టరు సి.వి.వి.గారు తప్పు చేయుచున్న వారికి సరాసరి తెలియ చేయగలరు అని మనము విశ్వసించవలయును.

ప్రస్తుతము ఉన్న ఈ రెండు విధానములు ఈ యోగ లక్ష్యమునకు అవసరమైనచో ఈ రెండు విధానములు కొనసాగుచునే ఉండును. ఈ విషయము గురించి మనము వ్యాకులపడుట అనవసరము అని మా అభిప్రాయము.

కావున ఎవరికి వారు వారి పద్ధతులను వారు అనుసరించుట సమంజసము. ఇతరులను ఒప్పించే బాధ్యత మనకు ఎందుకు? అది పరమాత్మ తత్వము నిండుగా గలిగిన మాష్టరు సి.వి.వి.గారు ఆయన స్థాపించిన యోగమును ఏవిధముగా నడిపించుకొనవలయునో ఆ విధముగా నడిపించుకొనగలరు.

ఇక లోటస్ కాంగ్రిగేషన్‌లో ఎం.కోర్సు నామములను 100ను ఒక సమూహముగా చేర్చి, విశ్రాంతి లేకుండా చేయించుట. మొత్తము 2006 నామములను రెండు రోజులలో 6 లేక 7 గంటల కాలములో పూర్తిగా చదివివేయుట. ఉలెన్ మరియు హెల్త్ నేమ్స్ చెప్పకుండా చేయించుట ఒక చర్చనీయాంశము అయినది.

ప్రమాణమును ఆధారముగా చేసుకొనిన, లోటస్ కాంగ్రిగేషన్‌లో వారు పంచిపెట్టిన ఎం.కోర్సు పుస్తకమునందు

92వ పేజీలో ఉదయము రెండు నామములు, సాయంత్రము రెండు నామములు 5 నిమిషములు సాధన, 5 నిమిషములు విశ్రాంతితో చేయవలయునని ఉన్నది. శ్రీ పైనంపాటి నరసింహం గారికి వ్రాసిన లెటర్ నెం. 451/1922 తేది 11-3-1922 నందు ఎం. కోర్సు నేమ్స్ ఉదయం 50 పేర్లు, సాయంత్రం 50 పేర్లు 1/2 నిమిషం ప్రాక్టీస్ 1/2 నిమిషం విశ్రాంతితో చేయమని ఉన్నది. సాంప్రదాయమును తీసుకొనిన ఎం.ఎన్.గారు మాస్టర్ సి.వి.వి.గారి పద్ధతిలో ఒంగోలు నందు, ఆ తరువాత అదే విధంగా ఎం.ఎన్.గారు చేయించిన విధముగా విజయవాడలోని కౌలూరి సీతారామయ్య గారు, ఎం.ఎన్.గారి పుత్రులు దాస్ గారు, పిడుగురాళ్ళలో ఎం.బి.ఎస్.గారు అనుసరించుచూ వచ్చిన దానిని సాంప్రదాయము అగును. ఈ రెండు పద్ధతులకు భిన్నముగా లోటస్ నందు ప్రత్యేక పద్ధతిని అనుసరించుట ఎంతవరకు సమంజసము. ఒక నామమును మనము సాధన చేయుచున్నాము అనగా దీనివలన వచ్చే శబ్ద ప్రకంపనలు మన సిస్టం అయిన స్థూలము నుండి మన రూపరహిత ఆది స్థితి వరకు గల అన్ని లెవల్స్‌లో పనిచేసి అది అడ్జస్ట్ అవవలయును. ఇది మన యోగమునకు ముఖ్య గమనిక. ప్రతి నామమునకు సాధన కాలము, విశ్రాంతి కాలము అని రెండు స్థితులను మనము పాటించుట అలవాటు. ప్రతి నామమును సాధన చేయుచున్నాము అనిన అది ఒక ఎక్సర్‌సైజ్. ఎక్సర్‌సైజ్ స్థూలమునకు అయినను మరియే ఇతర లెవల్స్‌కు



C.V.V. (Nov.'08).p65 Shreesai Graphics Proofs 10

అయినను అది ఎక్సర్‌సైజ్‌యే అగును. మనకు తెలిసి ఎక్సర్‌సైజ్‌లు విశ్రాంతి లేకుండా చేయగలమా? ఇది సాధ్యమా. పై విధముగా చేసిన మనము ఎక్సర్‌సైజ్ చేసినట్లా? లేక అందులో పాల్గొననట్లా? ఇది గమనించవలసిన విషయము.

క్రమవికాశమును, కంటెయినింగ్ కెపాసిటిని మెట్టుమెట్టుగా పెంచుకొనుచూ అన్ని కోర్సులు చేసి సాధనా సంపత్తితో తట్టుకొనువారు మాత్రమే అత్యున్నత కోర్సుగా గుర్తించిన ఎం.కోర్సులును చేయవవలయుననుట సాంప్రదాయము. వీటిన్నింటిని మించి విశ్వాసము ఆధ్యాత్మిక సాధనలో ముఖ్యము. ఎం.టి.ఎ. గారు వారి లెటర్స్‌లో "Belief gives relief" relief gives further belief అని అన్నారు. కాబట్టి ఎవరి విశ్వాసము దెబ్బతీయ ప్రయత్నము చేయరాదు.

ఇంకొక విషయమును ఉపోద్ఘాతముతో మొదలుపెట్టెదను, క్షమించగలరు. మా ఊరికి 25 సంవత్సరముల క్రితము శృంగేరి స్వాములవారు వారి పీఠముతో వచ్చినారు. ఆ సందర్భముగా నాకు నచ్చిన విషయము ఒకటి జరిగినది శృంగేరి స్వాములవారు వేదిక మీద కూర్చొని "క్యూ"లో వచ్చుచున్న భక్తజనులకు తీర్థము ఇచ్చుచున్నారు. అందరూ నమస్కారము చేసుకొని తీర్థము తీసుకొని వెళ్ళుచున్నారు. నాకు ముందు ఒక ముసలావిడ కూడా నమస్కారము చేసుకొని తీర్థము తీసుకొని క్యూలో నుండి ఇవతలకు వచ్చి కూడా నమస్కరించుకొనుచున్నది. అప్పుడు స్వాములవారు ఆమెతో అమ్మా నమస్కారము అమ్మవారి

పాదుకలకు చేసుకోవాలి నాకు కాదు, అని చెప్పినారు. అప్పుడు గమనించాను అక్కడ అమ్మవారి పాదుకలు ఉన్నవని. వాటిని పూజచేసి ఆ తీర్థమును ఆయన అందరకు ఇస్తున్నాడని. ఇక్కడ అమ్మ వారికి తప్ప స్వాములవారికి ఎలాంటి మర్యాదలు అక్కరలేదని తెలుసుకున్నాను. అదే విధముగా మన యోగములో కూడా పర్సనాలిటీ కల్ట్ వ్యక్తి పూజ అక్కరలేదని మాస్టర్ సి.వి.వి.గారు చెప్తూ C.V.V. is a principle but not the form అని అన్నారు. మా పెద్దవాళ్ళు చెప్తున్న దానినిబట్టి ప్రస్తుత ఆచరణను బట్టి ఒంగోలు మాస్టరు గారు కాని, కౌలూరి శీతారామయ్య గారు కాని, ఎం.బి.ఎస్.గారు కానీ పాద నమస్కారములను ప్రోత్సహించలేదు. ఎప్పుడు నమస్కరించినా మనమందరము ఒక్కరికే నమస్కరించుచున్నాము అనెడివారు. మనది "ఫ్రెండ్స్ సొసైటీ" కావున మనమందరము స్నేహితులుగా మెలగవలయును. పర్సనాలిటీ కల్ట్ హిందూ ధర్మములోనే లేదు.మన యోగములో అసలు లేదు. ఇలాంటి బహిర్గత ప్రదర్శన యోగమునకు అప్రతిష్ఠ. ఇది మన సాధక మిత్రమండలి, వివిధ కేంద్ర రథసారథులు గమనించగలరు. మన యోగములో "ట్రీట్‌మెంట్" అనేది ఒక విభాగము. దీనిని గురించి మాస్టర్ సి.వి.వి.గారు వాల్యూమ్ 5లో 28-10-15న వివరించినారు. వారు వివరించిన నియమ, నిబంధనలు



C.V.V. (Nov.'08).p65 Shreesai Graphics Proofs 11

పాటించి చేయవలెను. పేషెంట్ యొక్క బ్రీతింగ్ నెంబరును గుర్తించి ట్రీట్ చేయాలి. ఒక ఆపరేటర్ ఒకసారి ఒక కేసును మాత్రమే తీసుకోవాలి. ఒకటికంటే ఎక్కువ కేసులు తీసుకొనవలసి వచ్చిన ఒకరికి ట్రీట్‌మెంట్ ఇచ్చిన తరువాత 15 నిమిషములు విరామము తరువాత రెండవ వారిని తీసుకోవాలి. ఉదయము ఇద్దరిని, సాయంత్రము ఇద్దరిని మాత్రమే ట్రీట్‌మెంట్‌కు తీసుకోవాలి అని ఉన్నదని, ఒక ప్రేయర్‌తో సామూహికముగా ట్రీట్ చేయుట, రోగుల స్థితిగతులను విడివిడిగా విచారించకుండా ఒక సంకల్పము చేసి వదిలివేయుట మన సాంప్రదాయములో లేదు. ట్రీట్‌మెంట్ చేయువారు మాస్టర్‌గారు ఇచ్చిన ట్రీట్‌మెంట్ రూల్స్‌ను గమనించి పాటించుట మంచిది. లేకున్న మన యోగము అప్రదిష్ఠకు లోనగును. ఇది గమనించి మన యోగము యొక్క ఔన్నత్యమును పెంపొందించుటకు సహసాధన సభ్యులు సహకరించగలరని ఈ విషయములను నాకు తెలిసినంతవరకు చేయుచున్నాము. ఎవరి విశ్వాసములను కించపరచుటకు ఈ వ్యాసము వ్రాయలేదు. ఉన్న విషయములను ఉటంకించుటయే నా ఈ ప్రయత్నము.

***– జె.నారాయణమూర్తి,***

***అసోసియేట్ ఎడిటర్.***

# మాస్టరు సి.వి.వి. యోగ మిత్రమండలి, తెనాలి

## మాస్టరు సి.వి.వి. జయంతి ఉత్సవము

మాస్టరు సి.వి.వి. 140వ జయంతి ఉత్సవము. ది.4-8-2008న తెనాలి గంగానమ్మపేటలోగల చుండూరు వారి కళ్యాణ మండపములో ఘనముగా మిత్రమండలి వారు జరిపిరి.

స్థానికముగా వున్న సాధకులేగాక, ప్రాంతీయ యోగమిత్రులు, శ్రీ మల్లిక్‌గారు వారి సహ సాధకులతో సమావేశమునకు విచ్చేసి సభను జయప్రదమొనర్చిరి.

డాక్టర్ నాగలింగం శివకుమార్ గారు, నాటి జయంతి సందర్భముగా, మాస్టరు సి.వి.వి. వారి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిరి. శ్రీ శివకుమార్ ప్రసంగిస్తూ, మాస్టరు సి.వి.వి. సాక్షాత్తు "పరబ్రహ్మ సంజాతకులని, కారణ జన్మలని' ప్రస్తుతించి, సృష్టి పరిణామములో శాశ్వతమైన మానవ రూపమును, ఈ జన్మలోనే ఆవిష్కరించబడుటకు, సృష్ట్యాది బ్రహ్మ ఆదేశములతో జరుగు మహత్తర కార్యక్రమములో నిమగ్నులై యున్నారనిరి.

ఈ సందర్భముగా కాక భుజందరు నాడీ గ్రంథ విషయములు ప్రస్తావిస్తూ, కాక భుజందరు తాను ఊర్ధ్వగమనములో పయనిస్తూ, లోకాలోకములు అధిగమించి, పరబ్రహ్మ నెలవు చేరితినని, వారి దివ్యదర్శన వీక్షణమునకు



C.V.V. (Nov.'08).p65 Shreesai Graphics Proofs 12

వారిని అభ్యర్థించగా, తనను సందర్శించుటకు తగిన సమయము ఆసన్నమగునని, మహాయోగి, మాస్టరు సి.వి.వి. కావేరి తీరమున గల కుంభకోణ నగరములో జన్మించగలరని, 'భృక్తరహిత తారక రాజయోగ'మును నూతన యోగమును ఆవిష్కరించగలరని, ఆ యోగసాధనలో ఎన్నో వినూత్న సృష్టి పరిణామములు సంభవించునని, కాలక్రమములో అవగతము కాగలదని, బహుళ ప్రాచుర్యము పొందునని, కొన్ని వేల వత్సరముల ముందుగానే, ఆనాడు గ్రంథములో కాక భుజందరు ప్రస్తుతించుట మన సీనియరు సాధకులు గ్రహించిరనిరి.

మాస్టరు యోగము సృష్ట్యాది బ్రహ్మ నిర్దేశించిన ఏకైక యోగమార్గమని, ఒక మహోన్నత 'రాజయోగమని' మనము అవగాహన చేసుకొని, తదేక దీక్షా ప్రపత్తులతో సాధనలో నిమగ్నులమగుటయే, మన ప్రధాన కర్తవ్యమనిరి.

శ్రీ ఎమ్. మల్లిక్ గారు ప్రసంగిస్తూ మాస్టరు గారి యందు సర్వసమర్పణ భావముతో నియమనిష్ఠలతో యోగ సాధన పాటించిన, మన దైనందిన కార్యక్రమము శ్రీవారి ప్రమేయముతో ప్రశాంతముగా సాగిపోవుననిరి.

శ్రీ నాగలింగం విజయకుమార్ మాట్లాడుతూ, తన అనారోగ్య పరిస్థితిలో మాస్టరు వారి యోగసాధనయే తనకు 'ఆరోగ్యరక్ష'గా స్వానుభావములో పరిశీలించానని, తనకున్న

అనారోగ్య లక్షణములను గమనించి, ప్రస్తావించిన వైద్యుల నిర్ణయములు తారుమారై, తాను స్వస్థత పొందిన సందర్భము గలవనిరి.

మిత్రమండలి సన్నిహితులు, మిత్రులు, దివంగత ఎమ్. గుప్తా గారిని సంస్మరిస్తూ వారు జరుగు సమావేశములకు, స్థానిక కళ్యాణ మండప యాజమాన్యమును సంప్రదించి, వసతుల నేర్పాటు చేయుటలో సహకరించేవారని, తానుగా తేనీరు ఆ సందర్భములో మిత్రులకిచ్చేవారని, వారికి నివాళులర్పిస్తూ వారి ఆత్మకు శాంతిని, వారి కుటుంబ సభ్యులకు క్షేమమును సమకూర్చగలందులకు మాస్టరు వారిని ప్రార్థించి, నివాళులర్పించిరి.

మిత్రమండలి నిర్వాహకులు ఎమ్.భాస్కరరావు, మిత్రులు శ్రీ వంగర సత్యనారాయణ గారు అల్పాహారము, తేనీరు యిచ్చారు. కుమారి నాగలింగం లక్ష్మిచరిత భక్తి శ్రద్ధలతో మాస్టర్ వారికి 'బర్తుడే కేక్' ఇచ్చి మిత్రులకు అందించినది.

కళ్యాణ మండప యాజమాన్యులు శ్రీ సి.హెచ్. లోకనాథం గారి సౌజన్యమునకు మిత్రులు అభినందనలు తెల్పిరి.

శాంతి ప్రవచనములతో సభ ముగిసినది.

ఓం శాంతిః శాంతిః శాంతిః

మాస్టరు సి.వి.వి. యోగమిత్ర మండలి, తెనాలి.



C.V.V. (Nov.'08).p65 Shreesai Graphics Proofs 13

# యోగా జర్నలు

ఎడిటరు గారికి నమస్కారములు,

గత 1965 నుండి సి.వి.వి. వారు ఆటో రైటింగు విధానములో సన్నిహితులు.

బ్రహ్మాండం కుటుంబరావు గారి మేనల్లుడు శ్రీ ఆలూరు శర్మగారు అమృతలూరు, గోవాడ యోగా మెంబర్సు, ఒకసారి నా ఆటోరైటింగు విషయం గ్రహించి, వారి సమక్షంలో సి.వి.వి. వారిని పిలువగా, యోగ విషయాలు, వారి సందేహాలు తగిన సమాధానములు వ్రాయగా వారు తృప్తి చెందారు. నాకు నాడు యోగ విషయములు తెలియవు. సాధన రెగ్యులర్‌గా చేయుటయే గాని, అంతగా అవగాహన లేదు. అయినా వారి తగిన విషయం వచ్చింది.

ఆనాటి నుండి నాకు నా రోజువారి వర్కింగులో జరుగు వివరములు మాస్టరు అందించేవారు (రెక్టిఫికేషను వర్కు) రికార్డు చేయుట అలవాటైనది.

మిత్రులు తెనాలిలో కలసినప్పుడు ఒకరోజు సి.వి.వి. వారిని పిలిచి యోగ విషయములు, వారికున్న సందేహములు అడగండి అని కోరగా ప్రత్యేకముగా సి.వి.వి. వారిని పిలువగా చాలా వివరములతో సందేహములు నివృత్తి చేయటం జరిగినది.

మాకు ధైర్యం వచ్చినది. సి.వి.వి. వారిని పిలిచి మన యోగ విషయము రికార్డు చేద్దాం. సందేహాలు నివృత్తి చేసుకుందామన్న భావాలు వచ్చినవి.

క్రమంగా సి.వి.వి.వారు ఎన్నో విషయాలు అందించారు. ఈ సందర్భములోనే విజయవాడ సమావేశము సందర్భములో పిలువగా వారు సందేశము యిచ్చారు.

మామూలుగా మదర్ వెంకమ్మగారిని పిలువు ఇంకా యోగ విషయము - సందేహములు సమాధానములు యిస్తారని సి.వి.వి. వారు చెప్పగా... ధైర్యం చేసి 1-10-08 నుండి ప్రారంభించి మదర్ వెంకమ్మ గారిని పిలువగా చాలా ప్రేమతో ఎన్నో విషయాలు అందించారు. నాకు జరుగు వర్కింగు వివరించేవారు.

విజయవాడ సమావేశము అనంతరం పిలువగా సమావేశమును గురించి అడగకముందే మీ అడ్వైస్ ఇవ్వండి, అని పెన్ పెట్టి ఏకాగ్రతలో, ప్రేయరులో వున్నట్లు స్థాణువుగా వుండగా, ఈ విషయాలు రికార్డు జేసారు. ఈ విషయం అందరి సాధకులు గమనించతగినవని, మన హైయరు ఫీల్డులో మాస్టర్లు మనకు సన్నిహితులుగానే వుండి మనని అబ్జర్వ్ చేస్తున్నారన్న భావం అందరికి స్ఫురించాలన్న సదుద్దేశంతోనే తమకు అందిస్తున్నాను. సద్వినియోగ పరచగలరని విశ్వసిస్తాను.

**- మాస్టర్ సేవలో...**

**నాగలింగం శివకుమార్**



C.V.V. (Nov.'08).p65 Shreesai Graphics Proofs 14

# విజయవాడ యోగ సమావేశ సందేశము

**మదర్ వెంకమ్మ గారి వివరము :**

తెలుగులో చెప్పమన్నావు. మంచిది. మీకు అర్థమయ్యే భాషలో చెప్పగలను.

యోగ సాధకులకు శుభాశీస్సులు. ఒక ప్రధానమైన విషయము తెలియజేస్తాను. విజయవాడ సమావేశమునకు చాలామంది రావటం గమనిస్తే, వారిలో యోగమును గురించి తెలుసుకొనవలెనన్న తపన గమనించగలము.

సాధకులు తృప్తిగా, ప్రశాంతముగా అనుభూతి పొందలేదు. కాంగ్రిగేషను చాలా ప్రతిబంధకమైన వర్కింగులో జరిగినది.

ఎం.కోర్సు నా కుమారుని సంతానం జరిపారు. సి.వి.వి. వారు వారి సందేశములో ఎన్నో వివరములు యిచ్చారు. వారందరూ వారి ఆలోచనలతో వున్నారు గాని, సి.వి.వి. వారిని గమనించలేదు. వారి నుండి వచ్చిన విషయము "ట్రిక్ వర్కు"గా భావించారు.

నీవు - మిత్రులు శ్రమ తీసుకున్నారు.

సాధన వారి చేతుల్లో వున్నదని, గ్రంథములోనివని, వాటి సాధనలోనే సరిపోగలవని, అన్నీ జరుగగలవని, వారి నమ్మకము.

యోగము పూర్తిగా నిత్యనూతనంగా, సాగిపోవుచున్నది. ముఖ్యంగా సాధకుల ప్రమేయముతో సాగు కార్యక్రమముగాదని అందరూ గుర్తించవలెను.

సి.వి.వి. అప్పుడు ట్రాన్సు మీడియముగా వున్న, నేను – సుందరం, ద్వారానే కోర్సులు వచ్చినవి. వాటిని మాత్రమే, ఒక క్రమమైన విధానములో పాటించారు. ముఖ్యంగా పరిమితమైన, నిర్ణయించిన సాధకులతో మాత్రము.

కాని, ఈ రోజు అందరూ అనుకున్నట్లు, ఆ కోర్సులు చేస్తే చాలును, అందరూ పాటించవలెనని ప్రబలముగా వున్నది. అనగా వారికి సరియైన సాధనలో "అబ్జర్వేషన్" లేకనే.

కావున, అందరూ జనరల్ ప్రార్థనలో, సాధనలో నిమగ్నులై "అబ్జర్వేషన్"లో వుంటే, అందరికి రోజువారి కార్యక్రమమగు వర్కింగు అవగాహన కాగలదు. క్రమముగా 'లోయర్' – 'మేజర్' ట్రిప్పులు వర్కు విధానము పాటించగలరు.

జనరల్ ప్రార్థన అనగా, మేము ఆచరించిన ఒలిడియరు వర్కు ప్రార్థన కాదు. ప్రస్తుతము ఆక్సిడియరు ప్రార్థన పాటించవలెను.

అనగా ఎం.ఎన్. చెప్పిన ప్రార్థన. నీవు చేస్తున్న ప్రార్థన.

We fittupping Working, under Guidance Plan, Master and C.V.V.

ఈ ప్రేయరు చాలా బాగున్నది.

We - అనగా కాస్మోస్ అందరికీ వర్తిస్తుంది.

Fittupping - అనగా అందరికీ రెక్టిఫికేషను వర్కు జరుగవలెనన్న భావము

Working - అనగా ఆ కార్యక్రమము జరుగవలెనన్న భావం



C.V.V. (Nov.'08).p65 Shreesai Graphics Proofs 15

Master - అనగా ఆరిజను

C.V.V. - ఆరిజను అంశమైన ప్రత్యక్ష గురువు

వీరి కార్యక్రమము జరుగవలెనన్న 'మహా వాక్యము'.

స్థిరముగా సాగిపోవుచున్నది. 'కాన్‌వోన్' వర్కు జరుగుచున్నది. రెక్టిఫికేషను వర్కు ప్రధానముగా జరుగుచున్నది.

"ఆక్సిడియరు" తరువాత ఈ "మేజరు ట్రిప్పులు" సంబంధమైన డివైన్ బాడీ వర్కు క్రమముగా సాగిపోవుచున్నది.

అంతేగాక ఎన్నో భావములు, జరుగు కార్యక్రమమును గురించి, వివరముగా అందుతున్నవి. కావున, మేము జనరల్ ప్రేయరు మాత్రమే చెప్పటం జరుగుచున్నది.

ఈ ప్రధానమైన అవకాశమున్న తరుణములో, వ్యక్తిగత స్పందనలతో వర్కింగు కలుషితము జేసుకొన్నందున, వర్కింగు జరుగుటలేదు. యోగమును గురించి వ్యతిరేక ఆలోచనలు ఉత్పన్నమౌతున్నాయి.

ఎంత సీనియరు సాధకులైనా వారు అనుభవించగల దైనందిన సాధనలో అవరోధములు వచ్చి, వారి సాధన ఆగిపోవును. పర్యాలోచనలో వ్యక్తిగత సాధనలలో, వ్యక్తిగత ప్రణాళికలతో, ఏవేవో సాధించవలెనన్న భావ పరంపరలు ఉత్పన్నమై, దాదాపు వెయ్యి మంది సాధకులు కలిసిజేయు "పవిత్రమైన మాస్టరు వర్కును", వారి సంకల్పముతో సాగు ప్రార్థనలు అవరోధము కల్పించుట, ఆరిజను, మాస్టరు సి.వి.వి. వారికి, ఈ జరుగు సాధకుల ఆచరణా దృక్పథమును, సరియైన మార్గములో

పెట్టుటకు చాలా ప్రయాస కాబోతున్నది. పురోభివృద్ధి ఆగిపోవుచున్నది. కాలము జరుగుచున్నది.

సాధకులు వారి వారి, ఆలోచనలు సహజమో లేదా వారికి స్వయంగా సాగుతున్నవో, గ్రహించుట చాలా అవసరము.

సీనియరు సాధకుల అనుభవములతోనే, వారి ఆలోచనలు వుండాలి. అంతేగాని, మేము జేసిన గత వర్కింగు కోర్సులు, గ్రంథములు ఎవరూ ఆచరించవలసిన అవసరము లేదు. సాధకులు ముఖ్యంగా గమనించి ఆచరించవలెను.

**కాంగ్రిగేషను ఆచరించు విధానము :** కాంగ్రిగేషను మామూలుగా లోగడ సి.వి.వి. కోర్సులు నిమిత్తము ఏర్పాటు చేశారు. వారికి యోగ విషయములు తెలియపర్చుట ప్రధానముగా సాగు కార్యక్రమము మాత్రము జరిగేది.

ప్రస్తుతము సాధకులు సాధనలోని నిమగ్నులయి కోర్సులు అన్నీ పూర్తిజేసి, ఎవరికి వారు సాధనలో నిమగ్నులయ్యే సమయములో వున్నారు. యోగ విషయాలు చాలావరకు గ్రహించారు.

కావున, కాంగ్రిగేషను సమావేశము ప్రధానముగా సాధన కలసిజేయుటలోనే శ్రద్ధ వహించాలి. వ్యక్తిగత భావనలలో సాధన చేయుట పనికిరాదు.

సమావేశములో జనరలు ప్రేయరు ఉదయం 6 గంటలకు, సాయంత్రం 6 గంటలకు పాటించవలెను.

ప్రేయరు అనంతరము సాధకులు వారి వారి అనుభవములు,



C.V.V. (Nov.'08).p65 Shreesai Graphics Proofs 16

వారి ప్రార్థనా సమయములో గ్రహించినవి, వారు అనుభూతి పొందినవి మాత్రమే చర్చించుకొనవచ్చును.

మాష్టరు సి.వి.వి., ఎమ్.ఎన్. ఉపదేశములు, సీనియర్ సాధకులు అభిప్రాయములు వారివారి సలహాలతో 6 గం.ల వరకు జరిపి, తిరిగి సాయంత్రం 6 గం.లకు జనరల్ ప్రేయరులో నిమగ్నులు కావలెను. అందరికి క్రమముగా వర్కింగు జరుగును.

సామూహికంగా అనుభూతిలో పురోభివృద్ధి జరుగును. ప్రశాంత వాతావరణములో సాధకులు, సాధనలో వర్కింగును పాటించి తృప్తిని పొందగలరు.

కాంగ్రిగేషను ఆశయము నెరవేరగలదు!

సాధకులు సిన్సియర్‌గా యోగా వర్కింగులో నిమగ్నులు కాగలరు!! ***అందరికీ సదా ఆశీస్సులు...***

## గుంటూరు

మాష్టరు సి.వి.వి. యోగ ఫ్రండ్స్ సొసైటీ, గుంటూరు యోగ సెంటర్‌లో ఈక్వినాక్స్ సందర్భముగా సెప్టెంబరు 23వ తేదీ మధ్యాహ్నం 2.30 గం॥ల నుంచి సాయంత్రం 7.15 గం॥ల వరకు సుమారు 50 మంది సాధకులతో ఒలిడియర్ 3, ఒలిడియర్ 9 ప్రాక్టీస్ చేసాము. 6 గం॥ల ప్రార్థన అనంతరం ఎడ్జస్ట్‌మెంట్స్‌తో ముగించాము. సాధకులందరికి సాయంత్రం అల్పాహారం యివ్వటమైంది.

ఇట్లు

మాష్టరుగారి సేవలో...

ఎం.ఎస్. రామమోహనరావు

**LIFE MEMBERS**

1. Sri A. Visveswara Rao, Hyderabad
2. Sri T. Siva Prasada Rao, Kothapeta.

**REGULAR MEMBERS**

**Contd. from No. 4**

1. Sri K.S. Prakash, Vijayawada
2. Sri M. Bhaskara Rao, Tenali
3. Sri B.V. Krishna Rao, Tenali
4. Sri N. Siva Kumar, Tenali
5. Sri T. Harnatha Sastry, Tenali
6. Sri Ch. Somayya, Taralanka
7. Smt. T. Suryaprabha, Kakinada
8. Sri K. Brahmam, Devarapalli
9. Sri S.M. Ramakrishna, Thirupathi
10. Sri Chella Rama Chandra Rao, Cheddada
11. Sri C. Mallikarjuna Rao, Eluru.

## M.T.A. LETTERS

*(Contd. from No. 4-2008)*

The practise is the same as per mediums, called for to this Society.

As per knowledge I shall be giving to them accordingly to their heights in concentration.Any member may be in calculation of incalculable in unnumerable lists to the outer section. But the limit



C.V.V. (Nov.'08).p65 Shreesai Graphics Proofs 17

being to the inner sections being 16. Then I will give for this.

This is secret. Cannot be revealed to the outer section members.

M.T.A.

This answer having been given to the Society plan. There is no kind of indifferent action in this. But without adding in Theosophical concern this action is going on. But however the oath being the response to all.

No kind of special advantage excepting to the inner section. The additional works should be given by direct moods as soon as they enter in as a enlisted member. But however the initial with signature of each and every medium should be in the record of inner sections and outer sections.

M.T.A.

Master of F Society,

I came to know that the pupil has made a mistake in receiving sounds in the Timphonum, for which I shall give once more to impress to the members here, for their intuition in the General Principles.

Note once more

Note : The general rule is specially called for to note that in any account that the Society members

should obey to the orders of the Master of F Society in any manner as he wishes and as per his requisitions in advisary to them. If any unexpectably learned himself to go to outer country, as a journey the information should be communicated to the Master of F Society.

M.T.A.

Note to the Master

Note :

The Priniciples in adopting directions wishing questions for answers should be made by you and will there be any unnecessary concerns excepting the instructions to the Society. No secret can be reveallled to the strangers or to the females in any compartment even to you, or to his house or the mediums house but gradually if they be developed to knowledge them, there is no objection.

M.T.A.

Kumbakonam,

19-12-10.

9-30 P.M.

Master of F, Society,

I showed my symbol to one of your mediums,



C.V.V. (Nov.'08).p65 Shreesai Graphics Proofs 18

who requested me, to produce a phenomina as physical shape and in the physical appearance from the effect of, that concentration I am glad to not further, that in the aspect of utilising visions to the inner sections to note, what actionds are passing on, and also to find out the structure of the body.

Eventhough, you all may practise daily twice, however, in producing vision forms as phenomenas in the appearances, in size, and may also acquire the same reproduced practise may appear before you for causing effects in your practise, still there is much in practise to complete this course.

Eventhough I may be leading all your mediums socially, but their punctuality in this super human powers they must be very strict producing phenomenas and to make the will power to win the successive deeds for further particulars. To ask the same visions to produce as human structure to knowledge themselves, how the structure has been built.

2. The further action which should be done by the mediumsof the inner section to note the particulars inphenominas, by degrees it should be developed to the touch of the mental portions to complete, in order that, they may reap of receive the instructions

slowly, fixing the eyesight in the phenomenas without any dazzling in the sights. If they so do themselves in the course of practise it is certain, that the vision eye sights may be adjusted to form a phenomena for picking out records. As the society, being singular in giving out records through one pupil, however the pupil may be deputed for this purpose by me and in the accordance of the benelovence of the society, those mediums of inner section is hereby requested to make quick the practise to exhibit their benevolences to the Society and to form this Society to a considerable extent as per desire.

Hope that this will be valid to all my society members.

Glad to appear before you through this.

M.T.A.

Note : I am sorry to say, that, as per my suggestions for the benefit of the Socieyt, the mediums have not done to fulfil my desire, in the manner of their obedience showing, that all should come to practise only after taking baths. As my editorials requisitions being thus, it is hoped that all you will render good complexion in morning even though I might have been allowed you once as not so but in calling me enough



C.V.V. (Nov.'08).p65 Shreesai Graphics Proofs 19

but in showing to my editorial group, you are all requested to give obligation in your punctuality. Even though I may be wrong however I must be excused.

M.T.A.

**LOTUS CONGREGATION HELD AT VIJAYAWADA ON 20TH & 21ST SEPTEMBER 2008**
**A BRIEF REPORT FROM CENRAL LOTUS COMMITTEE**

We are glad to inform that as schedule the Lotus Congregation 2008 was held at VIJAYAWADA on 20th & 21st September 2008 at T.T.D. Kalyana Mantapam. Morethan 1400 Yoga Sadhakas from different places participated in the congregation & made the event a ground success. Under the guidance & Grace of Master the Congregation concluded in a ground manner.

- The Vijayawada Local Committee under Sri L. Rama Rao made very good arrangements for our Sadhakas stay. Food arrangements from Saturday 20th morning till evening of Sunday the 21st Prayers & Special Prayers for 2 days. Outside the Kalyana Mantapam (10) Rooms were also arrangement for our Sadhakas to stay.

- The entire Team worked day & night for the last 15 days & made the congregation a memorable one.

- The 20th Saturday the Congregation started with Welcome note by Sri GopiKrishna, Central Lotus Committee & welcome the Sadhakas in Sri Chandraekar Sastry on behalf of Local Committee, Vijayawada.

- Vijayawada Centre brough out the 'M' course printed & for free distribution in the congregation. The 'M' course book was released by Sri A. Shanmugam. Hon'ble President Central Lotus Congregation Committee, President Yoga School, Kumbakonam & handed over to Sri Rama Rao, Sri R. Krishna Murthy,R.S.P. Sastry & others.

- Sri A. Shanmugam gave the message an importance of 'M' course & practice about congregation.

- Vijayawada local committee honoured the T.T.D. Kalyana Mantapam Officers & Official from Tirupathi, who are responsible to get the Kalyanamantapam for our 2 days programme.

- Sri R.S.P. Sastry, Secretary Central Lotus Congregation Committee spoke on yoga & general practice.



C.V.V. (Nov.'08).p65 Shreesai Graphics Proofs 20

Concluding of Congregation with vote of thanks by Sri L. Rama Rao, Local Committee Chairma & Managing Transfer Master C.V.V. Bhriktha Rahitha Tharaka Raja Yoga Trust. Expresses the suicer thanks to all Yoga, Sadhakas who are participated in large number & made the congregation & gound & memorable event. Also thanking T.T.D. Officials. Other Government Agencies who are considered for the event. We witnessed trhe large gathering of our sadhakas for more than 1400 in this Lotus Congregations at Vijayawada. We take this opportunity to thank the local committee who have strked very hand for these days & made the congregation a ground success.